ఆంధ్రప్రదేశ్‌లో చిన్న తరహా పరిశ్రమలు

రాష్ట్ర ఆర్థిక, సాంఘీకాభివృద్ధిలో చిన్నతరహా పరిశ్రమల రంగం ప్రముఖపాత్ర పోషిస్తుంది. ఆర్థిక వ్యవస్థ నిరంతర అభివృద్ధికి, తక్కువ పెట్టుబడితో త్వరితగతిన ఉత్పత్తులు సాధించడానికి, ఎక్కువ ఉద్యోగితకు చిన్న పరిశ్రమలు ఎంతో దోహదం చేస్తాయి. రూ.5 లక్షల కన్నా తక్కువ స్థిర మూలధనం ఉన్న చిన్నతరహా యూనిట్లు 95.3 శాతం ఉన్నాయి. మొత్తం ఉద్యోగితలో 87.3 శాతం చిన్న పరిశ్రమల ద్వారా కల్పించినవే. ఇటీవల చిన్న తరహా పరిశ్రమల పెట్టుబడుల పరిమితులు పెంచడం వల్ల కొన్ని పెద్ద పరిశ్రమలు కూడా చిన్న తరహా క్యాటగిరీలోకే వచ్చాయి.

చిన్నతరహా పరిశ్రమల యూనిట్ల సంఖ్యలో ఆంధ్రప్రదేశ్, దేశంలోనే మూడో స్థానంలో ఉంది. మొదటి రెండు స్థానాల్లో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర ఉన్నాయి. భారతదేశ ఎగుమతుల్లో చిన్నతరహా పరిశ్రమల వాటా 45 నుంచి 50 శాతం మధ్య ఉంది. ఆంధ్రప్రదేశ్ ఎగుమతుల్లో ఈ పరిశ్రమల ఉత్పత్తుల వాటా 35-40 శాతాల మధ్య ఉంటుంది. 2007-08(సెప్టెంబర్) వరకు రాష్ట్రంలో 1,44,890 రిజిష్టర్డ్ చిన్నతరహా పరిశ్రమల యూనిట్లు ఉన్నాయి. వీటి ద్వారా 13,36,385 మంది ఉపాధి పొందుతున్నారు. 1976-77 నుంచి 1986-87 వరకు రాష్ట్రంలోని చిన్నతరహా పరిశ్రమల్లో రూ. 710.50 కోట్లు పెట్టుబడి పెట్టారు. తర్వాత దశాబ్దంలో (1987- 1997) రూ. 1626 కోట్ల నుంచి, 1998-2007 కాలంలో రూ. 3725 కోట్లకు పెట్టుబడులు పెరిగాయి. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో (2005 నాటికి) చిన్నతరహా పరిశ్రమల్లో సగటున 8.9 మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. రాష్ట్రంలో రిజిష్టర్ చేసినవి, చేయనివి రెండూ పరిగణనలోకి తీసుకుంటే మొత్తం యూనిట్ల సంఖ్య మూడున్నర లక్షలు కాగా, వీటి ద్వారా 22 లక్షల మందికి ఉపాధి లభిస్తున్నట్లు అంచనా. మన రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమలు ఎక్కువగా (48 శాతం) తెలంగాణలోనే కేంద్రీకృతం కాగా, తర్వాత స్థానాల్లో కోస్తా(40 శాతం), రాయలసీమ(12.5 శాతం) ఉన్నాయి. సంఖ్యా పరంగా పెట్టుబడులు, ఉపాధికల్పనలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయి.

రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమలు

ఫుడ్ ప్రొడక్ట్స్, బేవరేజస్, టొబాకో వస్తువులు, కాటన్ ఫ్యాబ్రిక్స్, ఉన్ని, సిల్క్ వస్త్రాలు, జనపనార, కలప, కలప వస్తువులు, లెదర్, లెదర్ వస్తువులు, కెమికల్స్, మెటల్స్, యంత్ర సామగ్రి వస్తువులు తయారుచేసే యూనిట్లున్నాయి. చిన్నతరహా పరిశ్రమలు అత్యధికంగా(23 శాతం) ఆగ్రో, ఆహార ప్రక్రియ (ఫుడ్ ప్రాసెసింగ్)రంగంలో ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి 2005, రాష్ట్ర పారిశ్రామిక తీర్మానం ద్వారా ఇప్పటికే అనేక ప్రోత్సాహక రాయితీలు ప్రకటించారు. జిల్లా పారిశ్రామిక కేంద్రాల ద్వారా ప్రోత్సాహిక పారిశ్రామిక వేత్తలకు చేయూత, ఏపీఐడీసీ, పారిశ్రామిక అవస్థాపనాభివృద్ధి నిధి ద్వారా ప్రత్యేక సౌకర్యాలు, చిన్నతరహా పరిశ్రమలు తీసుకున్న రుణాలపై వడ్డీ రేటులో 6 శాతం సబ్సిడీ, విద్యుత్ ఛార్జీలపై చెల్లించాల్సిన అపరాధ రుసుం మినహాయింపు తదితర చర్యలు చేపట్టారు. ముఖ్య మంత్రి అధ్యక్షతన ఏపీ ఖాయిలా పడ్డ చిన్నతరహా పరిశ్రమల పునరావాస, పునరుద్ధరణ సంస్థ ఏర్పాటు చేశారు.

బలాలు - బలహీనతలు

భారీ పరిశ్రమల పోటీని తట్టుకొని, నేటికీ చిన్నతరహా పరిశ్రమలు తమ ఉనికిని కాపాడుకుంటూ వస్తున్నాయి. దీనికి కారణం ఈ పరిశ్రమలు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉద్యోగిత కల్పించడం. ప్రాంతాల మధ్య సమతౌల్య అభివృద్ధి సాధించడంలోనూ, ఎగుమతులను పెంచడంలోనూ, భారీ పరిశ్రమలకు కావలసిన పరికరాలను, ముడి సరుకులను అందించడంలో చిన్నతరహా పరిశ్రమలదే ప్రముఖ పాత్ర.

అయితే 2005 గణాంకాల ప్రకారం అనేక చిన్నతరహా పరిశ్రమలు (27 శాతం) మన రాష్ట్రంలో ఖాయిలాపడ్డాయి. చిన్నతరహా పరిశ్రమలు ఖాయిలా పడటానికి దారితీసిన పరిస్థితులపై అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా సర్వే చేసింది. **అవి:** మౌలిక సదుపాయాల లేమి, పాత యంత్రాల వాడకం, అధిక పన్నుల భారం, కఠినమైన కార్మిక చట్టాలు, వర్కింగ్ కేపిటల్ సమస్య, అధిక వడ్డీకి రుణాలు, కార్మిక-యాజమాన్య సంబంధాల వివాదాలు మొదలైనవి. కేంద్ర ప్రభుత్వం 2004లో నిర్వహించిన సర్వే ప్రకారం ఆర్థిక కారణాలు (35 శాతం), యాజమాన్య-కార్మికుల వివాదాలు (14 శాతం), మార్కెటింగ్ సమస్యలు (12 శాతం) చిన్న పరిశ్రమలు ఖాయిలా పడటానికి కారణాలుగా పేర్కొన్నారు.

ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. పారిశ్రామిక ఉత్పత్తుల్లో కుటీర పరిశ్రమల నుంచి సమకూరుతున్న ఉత్పత్తుల శాతం?
   ఎ) 39.7 శాతం బి) 45 శాతం
   సి) 60 శాతం డి) 20 శాతం
2. చిన్నతరహా పరిశ్రమలు ఎక్కువగా (44.3 శాతం) ఏ ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉన్నాయి?
   ఎ) అర్బన్ ప్రాంతాలు బి) గ్రామీణ ప్రాంతాలు

సి) మెట్రోపాలిటన్ ప్రాంతాలు డి) ఎ, సి

3. మన రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమల రంగంలో అధికంగా ఉత్పత్తులు సాధిస్తున్న రంగం?

ఎ) రైస్‌మిల్స్ బి) పౌల్ట్రీ

సి) డెయిరీ డి) ఏదీ కాదు

4. చిన్నతరహా పరిశ్రమల అభి వృద్ధికి కొన్ని వస్తువుల ఉత్ప త్తిని రిజర్వేషన్ చేసే ప్రక్రియను ఎప్పుడెప్పుడు చేశారు?

ఎ) 1967, 1977 బి) 1957, 1980

సి) 1967, 1969 డి) 1970, 1977

5. ఉపాధి అవకాశాలను చిన్నతరహా పరిశ్రమల ద్వారా పెంచాలని సూచించిన కమిటీ?

ఎ) గాడ్గిల్ కమిటీ బి) కార్వే కమిటీ

సి) కె.ఎల్. రావ్ కమిటీ డి) విఠల్ రావ్ కమిటీ

6. సంఖ్యా పరంగా చూస్తే చిన్నతరహా పరిశ్రమల విషయంలో మన రాష్ట్రం దేశంలో ఎన్నో స్థానంలో ఉంది?

ఎ) 6 బి) 3 సి) 8 డి) 1

7. చిన్న తరహా ఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలో ఏ స్థానంలో ఉంది?

ఎ) 6 బి) 7 సి) 3 డి) 2

8. రాష్ట్ర ఎగుమతుల్లో చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తుల వాటా?

ఎ) 50 శాతం బి) 35 - 40 శాతం

సి) 60 శాతం డి) 20 శాతం

9. చిన్నతరహా పరిశ్రమల ద్వారా 2006 నాటికి ఉపాధి పొందుతున్న వారి సంఖ్య?

ఎ) 13.36 లక్షలు బి) 10 లక్షలు

సి) 20 లక్షలు డి) 15 లక్షలు

10. రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల క్రమం?

ఎ) తెలంగాణ, కోస్తా, రాయలసీమ

బి) రాయలసీమ, కోస్తా, తెలంగాణ

సి) కోస్తా, తెలంగాణ, రాయలసీమ

డి) దక్షిణ తెలంగాణ, ఉత్తర కోస్తా, రాయ లసీమ

11. చిన్నతరహా పరిశ్రమలు పెద్ద పరిశ్రమల పోటీని తట్టుకొని నేటికి నిలబడటానికి కింది వాటిలో ఏది సరైన కారణం?

ఎ) వ్యవస్థాపనలో సౌలభ్యం

బి) తక్కువ మూలధనంతో ఎక్కువ ఉద్యోగిత కల్పించడం

సి) సరుకుల రవాణాలో సౌలభ్యత

డి) పైవన్నీ

12. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు ఖాయిలా పడటానికి దారితీసిన కారణాలను అధ్యయనం చేసిన సంస్థ ?

ఎ) అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ కాలేజ్ బి) ఎన్ఐఆర్‌డి

సి) నిసియత్ (NISIET) డి) ఏదీ కాదు

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10	11	12
	A	B	A	A	B	B	A	B	A	A	D	A